తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
28 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 298
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## నిజాలు వెల్లడిస్తారు

### కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ వెల్లడి



న్యూఢిల్లీ,-తరంగాలు

ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ హై కోర్టులో ఢిల్లీ లిక్కర్ కేసులో నిజాలను బయటపెడతారని ఆయన సతీమణి సునీత కేజీవ్రాల్ తెలిపారు.లిక్కర్ కేసులో డబ్బు ఎక్కడుందో కోర్టులో వెల్లడిస్తారని.. ఆధారాలు కూడా తెలియజేస్తారని చెప్పారు. బుధవారం కేజీవ్రాల్ ను కలిసిన తర్వాత ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునితా కేజీవ్రాల్ మాట్లాడుతూ.. లిక్కర్ కేసులో కేజీవ్రాల్ కు సంబంధం లేదని.. ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.లిక్కర్ కేసులో ఈడీ అధికారులు 250కిపైగా దాడులు చేశారన్నారు. డబ్బు కోసం సోదాలు చేశారని.. -మిగతా 6 లో





# రేవంతుకు కేటీఆర్ సవాల్

- దమ్ముంటే మల్కాజిగిరిలో పోటీ చేయ్
- రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ సవాల్

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు. దమ్ముంటే రాజీనామా చేసి.. ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయాలని రేవంత్‌కు కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పని అయిపోయింది.. కేసీఆర్ శకం ముగిసింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలవరు అని రేవంత్ రెడ్డి -మిగతా 2 లో



# మోసాలు చేయడంలో 45 ఏళ్ల అనుభవం

- తన చెల్లెళ్లను అడ్డం పెట్టుకుని శవ రాజకీయాలు
- చిన్నాన్న హంతకులు ఎవరో ప్రజలకు బాగా తెలుసు
- నన్ను దెబ్బతీయడానికి కూటమిగా వస్తున్న కుట్రదారులు
- మేనిఫెస్టోనే చెత్తబుట్టలో వేసే వ్యక్తి బాబు
- ఐదేళ్లలో అన్ని వర్గాలను ఆదరించి ముందుకు తీసుకెళ్లా
- దేవుడి దయ..మీ ఆదరాభిమానాలు దండిగా ఉన్నాయి
- ప్రొద్దుటూరు మే సిద్ధం సభలో సిఎం జగన్ విమర్శలు
- లాంఛనంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

తరంగాలు-కడప,

ప్రజల మద్దతు లేని చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా ప్రొద్దుటూరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. తన వాళ్లనే చంద్రబాబు తన మీద ఉసిగొల్పుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుట్రలు,మోసాలు చేయడంలో చంద్రబాబుకి 45 ఏళ్ల అనుభవం ఉందన్నారు. వివేకా చిన్నాన్నను అన్యాయంగా అతిదారుణంగా చంపారు. ఆ హంతకులెవరో ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలకు తెలుసు. చంపిన హంతకుడు ఆ విషయాన్ని చెప్పుకుంటూ బహిరంగంగా తిరుగుతున్నాడు. ఆ హంతకుడికి మద్దతు ఎవరిస్తున్నారో అంతా చూస్తున్నారు. ఆ చంపినోడు ఉండాల్సింది జైల్లో. కానీ, నేరుగా నెత్తిన పెట్టుకుని మద్దతు ఇస్తోంది చంద్రబాబు, చంద్రబాబుకి సంబంధించిన యెల్లో మీడియా. ఈ వ్యవహారంలో రాజకీయలబ్ది కోసం తపించిపోతున్న ఒకరిద్దరు నావాళ్లు భాగం అయ్యారు. ఇంతటి దారుణం చేసి.. నన్ను దెబ్బ తీయాలనుకుంటున్నారు. ఇది కలియుగం -మిగతా 2 లో



## రాజేంద్ర నగర్‌లో కొత్త హైకోర్టు

### -శంకుసాపన చేసిన సుప్రీం సిజే చంద్రచూడ్

తరంగాలు- హైదరాబాద్,

రాజేంద్రనగర్‌లో నూతన హైకోర్టు నిర్మాణానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ శంకుస్థాపన చేశారు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో సీజేఐతో పాటు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. నూతన హైకోర్టు భవనానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సీజేఐ అన్నారు. ప్రస్తుత హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో సకల హంగులతో -మిగతా 2 లో

## వైసిపి పాలనలో అన్నివర్గాలకు అన్యాయం

### పలమనేరు ప్రజాగళం సభలో చంద్రబాబు



తరంగాలు-చిత్తూరు,

ఐదేండ్ల జగన్ వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా పలమనేరులో ప్రజాగళం పేరిట ప్రచార యాత్రను బుధవారం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఉమ్మడి చిత్తూరులో 25 ప్రాజెక్టులను రద్దు చేసినా జగన్‌ను రాయలసీమ లోకి రానివ్వద్దని పిలుపునిచ్చారు. ఒక్క సీమ ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని, తన స్వార్థం కోసం ఒక తరాన్ని నాశనం చేశాడని ఆరోపించారు. ఒక్క ఛాన్స్ అని అ -మిగతా 2 లో


## కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిపై ఉత్కంఠ

-తెరపైకి తీన్మార్ మల్లన్న పేరు
-మిగిలిన సీట్లను ఖరారు చేయనున్న కాంగ్రెస్



తరంగాలు-కరీంనగర్, :

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాలలో దాదాపు ఆయా పార్టీల సీట్ల కేటాయింపు పక్రియ పూర్తయింది. కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ బరిలో దిగారు. బీజేపీ నుంచి ప్రస్తుత పార్లమెంట్ సభ్యుడు, సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ పోటీ చేస్తున్నారు. దాంతో వీరిని ఢీకొట్టేందుకు కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి ఎవరు -మిగతా 2 లో



## అమెరికా దౌత్యవేత్తకు భారత్ నోటీసులు జారీ

కేజ్రీవాల్ విషయంలో పారదర్శకంగా విచారణ జరగాలి
అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వెల్లడి
మరోసారి తీవ్రంగా అభ్యంతరం తెలిపిన భారత్

న్యూఢిల్లీ,

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ పై ఇతర దేశాల జోక్యంపై భారత్ మరోసారి తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి.. కేజ్రీవాల్ అరెస్ట్ పై స్పందించారు. -మిగతా 2 లో

## అధికారం, ఆస్తుల కోసమే కాంగ్రెస్‌లోకి రంజిత్ రెడ్డి

-రంజిత్‌రెడ్డి అంటే జనానికి ఏం తెలుసు
-ఆయనను ఎంపిగా గెలిపించాకనే ప్రజలకు పరిచయం
-చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి తీరుపై కెటిఆర్ విమర్శలు



7 లో

## హరీష్ రావు మాజీ పిఎ అరెస్ట్

-తమకు సంబంధం లేదని హరీష్ కార్యాలయం వెల్లడి



3 లో

# రేవంత్‌కు కెటిఆర్ సవాల్

(మొదటి తరువాయి)

అన్నారు. దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపెట్టు అని నాకు రేవంత్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి నువ్వు గొప్పోడివి కాదా..? ఒక్క సీటు కూడా గెలవరు అన్నావు కదా.. మల్కాజ్‌గిరి సీటులో పోటీ చేద్దాం. తేల్చుకుందాం రా అని అన్నాను. కానీ స్పందన లేదు. మళ్లీ నోరు ఎత్తలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. మల్కాజ్‌గిరిలో ఈ ఐదేండ్లలో రేవంత్ ఒక్క పని చేయలేదు. ఎవర్నీ పలుకరించినా పాపాన పోలేదు. కాబట్టి ఆవేశానికి పోతే ఓడిపోతానని రేవంత్ భయపడ్డాడు. అందుకే పలుకలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరిలో నిలబడేందుకు భయపడుతున్నాడు. ఏప్రిల్ 18న నామినేషన్లు.. సమయం చాలా ఉంది కాబట్టి రేవంత్‌కు ధైర్యం వచ్చి రాజీనామా చేసి వస్తే నేను వస్తా.. తప్పకుండా నిలబడుతాను. నాకు తెలుసు ఆయన రాడు.. పిరికోడు. నరుకుడు ఎక్కువ.. అసలు విషయానికి వస్తే పారిపోతాడు. చాలా పెద్ద మాటలు, డైలాగులు చెబుతాడు. కానీ ఆచరణలో మాత్రం చూపించడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరిలో జరిగే పోటీ.. కేవలం వ్యక్తుల మధ్య కాదు.. పోటీ మూడు పార్టీల మధ్య. కేసీఆర్ నిలబడ్డారని భావించి పని చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపీ నియోజకవర్గం పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో తుఫానులా మెజార్టీ ఇచ్చారు. మూడు లక్షల యాభై ఓట్ల మెజార్టీ వచ్చింది. కాబట్టి ఇప్పుడు ఇతర పార్టీలు మూడున్నర లక్షలు దాటి ముందుకు వచ్చి గెలవాలి. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి. కార్పొరేట్ ఎన్నికల్లో మాదిరిగానే ప్రతి ఇంటికి వెళ్లాలి. దేశంలోనే అత్యంత పెద్ద నియోజకవర్గం మల్కాజ్‌గిరి. కాబట్టి ప్రతి వాడ తిరిగి ప్రచారం చేయాలి. రాగిడి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు బ్రహ్మాండంగా ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

# రాజేంద్ర నగర్‌లో కొత్త హైకోర్టు

(మొదటి తరువాయి)

100 ఎకరాల్లో రాజేంద్రనగర్‌లో భవన నిర్మాణం చేపట్టనున్నారు. హైకోర్టుకు కేటాయించిన స్థలంలో ఆధునిక వసతులతో హైకోర్టు భవనంతో పాటు జడ్జిలకు నివాసాలను కూడా నిర్మించనున్నాం

# వైసిపి పాలనలో అన్నివర్గాలకు అన్యాయం

(మొదటి తరువాయి)

ధికారంలోకి వచ్చి ప్రజలపై పన్నుల పేరటి పిడిగుద్దులు గుద్దాడని విమర్శించారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ముసుగువీరుడు బయటకు వస్తున్నాడని జగన్ ఎన్నికల ప్రచారం సందర్భంగా వ్యాఖ్యనించారు. రైతులకు సబ్సీడీలు, పొలాలకు నీళ్లు , బిందు సేద్యం పరికరాలు అందించలేదని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల బతుకుల్లో చీకటి నింపిన వ్యక్తులను గుర్తించాలని కోరారు. రాయలసీమ ఒకప్పుడు రతనాల సీమాగా వెలుగొందిదని, నేడు ఎడారిగా మారే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. సీమ సాగునీటి రంగంలో ఎన్టీఆర్ మార్పు తెచ్చారని , తెలుగుగంగ , హంద్రీనీవా, నగరి, గాలేరును ప్రారంభించారని గుర్తు చేశారు.

# కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిపై ఉత్కంఠ



(మొదటి తరువాయి)

దిగనున్నారు అన్న విషయం కరీంనగర్‌లో ఉత్కంఠ రేపుతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ స్థానంలో కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. అభ్యర్థిపై ఎటు తేల్చుకోలేకపోతుంది. ఈ క్రమంలో ముగ్గురు పేర్లను అధిష్టానం పరిశీలిస్తోంది. కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతి రావు కుమారుడు రాజేందర్ రావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పోటీ పడుతున్నారు. ఐతే బీఆర్ఎస్, బీజేపీ నుంచి బలమైన అభ్యర్థులు ఉండటంతో కాంగ్రెస్ అధిష్టానం తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పేరును తెరపైకి తెచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు ఎమ్మెల్యే అభ్యర్థుల కంటే ఎక్కువ ఉంటుంది. ఎంపీ టికెట్ వస్తే తీన్మార్ మల్లన్న ప్రచార ఖర్చులు భరించడానికి సిద్ధంగా ఉన్నారని పార్టీలో వినిపిస్తోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీకి ఈ తెలిపినట్లు ప్రచారం జరుగుతోంది. బీజేపీ అభ్యర్థి ఎంపీ బండి సంజయ్ కాపు సామాజికవర్గం కావడం అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో తీన్మార్ మల్లన్నను బరిలో నిలపాలని హస్తం పెద్దలు యోచిస్తున్నట్లు సమాచారం. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థులుగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు పేర్లు ప్రచారంలో ఉండగా.. కొత్తగా మరొకరి పేరు పార్టీ శ్రేణుల్లో చక్కర్లు కొడుతుంది. క్యూ న్యూస్ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేయడం దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. తీన్మార్ మల్లన్న కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం జోరందుకుంది. జర్నలిస్టుగా పలు సంస్థల్లో పనిచేసిన తీన్మార్ మల్లన్న గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోవడం తెలిసిందే. కాంగ్రెస్ నుంచి చివరగా పొన్నం ప్రభాకర్ 2009లో కరీంనగర్ ఎంపీగా గెలుపొందారు. అంతకుముందు కాంగ్రెస్ నేత 1984, 1989, 1991 లోక్ సభ ఎన్నికల్లో జువ్వాడి చొక్కారావు హ్యాట్రిక్ విజయాలు సాధించారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను పాతే దిశలో ప్రయత్నాలు జోరుగానే సాగుతున్నాయి. అయితే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్ కుమార్, మరోవైపు బిజెపి నుంచి బండి సంజయ్ అభ్యర్థులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చే వారి కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఢిల్లీకి వెళ్లడంతో.. మిగతా ఎంపీ అభ్యర్థులపై అధిష్టానంతో చర్చించనున్నారు. మరి తీన్మార్ మల్లన్నకి కాంగ్రెస్ నుండి కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుండి టికెట్ వస్తే పోటీ ఆసక్తికరంగా ఉంటుందని నేతలు చెబుతున్నారు

# మోసాలు చేయడంలో 45 ఏళ్ల అనుభవం

(మొదటి తరువాయి)

కాకపోతే ఇంకేంటి?. ఇంత కన్నా అన్యాయం ఉంటుందా? అని మీ అందరి ప్రేమానురాగాల మధ్య నిల్చొని అడుగుతున్నాని జగన్ ప్రకటించారు. ప్రజల మద్దతు లేని చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయం చేసినా.. నేను మాత్రం ప్రజల పక్షం ఉంటా అని గర్వంగా చెబుతున్నా. నాపై బురద జల్లుతూ రాజకీయం చేస్తున్నారు. అబద్దాలు చెప్పేవారు, కుట్రలు చేసేవాళ్లు మనకు శత్రవులుగా ఉన్నారు. అందరూ కలిసి జగన్‌పై యుద్దానికి వస్తున్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ నా పై యుద్దానికి కలిసి కట్టుగా వస్తున్నారు. ఇది చాలదన్నట్లు నా ఇద్దరు చెల్లెల్ని తీసుకొస్తున్నారు. వీళ్ల విలువలు లేని రాజకీయం ఎవరికి స్ఫూర్తి. నేను ఎప్పుడూ తప్పు చేయలేదు. నేను ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ముకున్నా. నాకు ప్రజల అండగా, దేవుడి దయ ఉన్నాయి అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఎన్నికలయ్యాక మేనిఫెస్టో చెత్త బుట్టలో పడేసే వ్యక్తి చంద్రబాబు అన్నారు. శవరాజకీయాలు, కుట్రలు ఆయనకు అలవాటు కుట్రలు చాలవన్నట్లు.. నా చెల్లెలిద్దరిని తీసుకొచ్చుకున్నారని ఆరోపించారు.ఆ దేవుడు, ఆ ప్రజల్నే నమ్ముకున్నా.. ధర్మం, న్యాయాన్ని నమ్ముకున్నానని జగన్ అన్నారు. పేదల ఇంటింటి అభివృద్ధికి అడ్డుపడుతున్నా ఈ దుష్ట చతుష్టయాన్ని చిత్తుగా ఓడించేందుకు పాంచజన్యం పూరించేందుకు శ్రీకృష్ణుడిలా మీరంతా సిద్ధమేనా అని జగన్ ప్రశ్నించారు. మే 13న ఫ్యాన్ మీద రెండు ఓట్లు వేసి మరో వంద మందికి చెప్పి ఓట్లు వేయించి మనందరి పార్టీని గెలిపించేందుకు, అభివృద్ధి నిరోధకులను పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా అని ప్రజల్ని అడిగారు. వైఎస్సార్ జిల్లా నేలమీద... ఈ పొద్దుటూరు గడ్డమీద...నన్ను మీ బిడ్డగా భావించి నిరంతరం కాపాడుకుని ఎవరు ఎన్ని

కష్టాలు పెట్టినా.. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ఎన్ని సమస్యలు సృష్టించినా నన్ను కాపాడుకున్న మీకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు. ఈ రోజు నా ముందు కనిపిస్తున్న స్థాయిలో ఈ జిల్లాలో ఎప్పుడూ సమావేశం జరిగి ఉండదు. ఓ మహా సముద్రం కనిపిస్తోంది. మంచికి మద్దతు పలికే ఇంతటి మహా ప్రజా సైన్యం మధ్య మన ప్రజా జైత్రయాత్రకు ముందు వరసలో మన వైఎస్సార్‌సీపీ పార్టీ జెండా తలెత్తుకుని ఎగురుతోంది ఇక్కడేనని తెలిపారు. అధికారాన్ని పేదల భవిష్యత్తు కోసం రైతులు, అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, భావితరాలు, మన గ్రామాలు, ఇంటింటి అభివృద్ధి, సంక్షేమం కోసం ఒక బాధ్యతగా ఈ 58 నెలల పాలనలో ప్రతి రంగంలోనూ విప్లవానికి మారుపేరుగా మార్పులు తీసుకొచ్చాం. ఎప్పుడూ జరగని విధంగా.. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయలు లంచాలు, వివక్ష అనేవి లేకుండా నేరుగా ప్రజల చేతుల్లో ఉంచి ప్రజా ప్రభుత్వ అజెండా.. ఇక్కడ కనిపిస్తున్న మన జెండా అని స్పష్టం చేశారు. డ్రగ్స్ కేసుపైనా సీఎం జగన్ స్పందించారు. చంద్రబాబు వదినగారి చుట్టం తన కంపెనీకి డ్రై ఈస్ట్ పేరుతో డ్రగ్స్ దిగుమతిచేస్తావుంటే సీబీఐ వాళ్లు రెయిడ్ చేశారు. ఈ రెయిడ్ జరిగిందని తెలిసిన వెంటనే.. యెల్లో బ్రదర్స్ ఉలిక్కి పడ్డారు. దొరికితే తమ బ్రదర్ కాదని.. మన బ్రదర్ అని మన మీద నెట్టేసే యత్నం చేశారని ఆరోపించారు. ఈ జెండా తలెత్తుకుని ఎగురుతోంది అని.. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, చూసినా కోట్ల గుండెలు, మన పార్టీకి, ప్రభుత్వానికి మద్దతు పలుకుతూ 2024 ఎన్నికల సమరానికి సిద్ధం అంటున్నాయి! కాబట్టే ఈ జెండా మరే ఇతర జెండాతోనూ జతకట్టడం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ బస్సుయాత్రకు జననీరాజనం

-భారీగా తరలివచ్చిన ప్రజలు

-అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం

-ప్రొద్దుటూరు సభలో మార్మోగిన నినాదాలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం పేరుతో నిర్వహించిన బస్సు యాత్రకు ప్రజలు నిరాజనం పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సీఎం



జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర బుధవారం ఇడుపులపాయి నుండి ప్రారంభమైంది. కడప జిల్లా వేంప్లలె మండలంలోని ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ నుంచి మధ్యాహ్నం 1.40 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. అంతకముందు సిఎం జగన్ తన తండ్రి వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతీమణి భారతి రెడ్డి, పార్టీ నేతలతో కలిసి ప్రార్ధనలు చేసి నివాళులర్పించారు. విజయమ్మ ప్రత్యేక ప్రార్ధన చేసి కుమారుడైన సిఎం జగన్ రెడ్డికి ఆశీస్సులు అందించారు. అనంతరం జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. దీంతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మేమంతా సిద్దం పేరుతో ఇడుపులపాయ నుండి మారుతి నగర్, వీరన్నగట్టుపల్లె, కుమ్మరాంపల్లె మీదుగా వేంప్లలెకు 2.30 నిమిషాలకు చేరుకున్నారు. జగన్ రెడ్డి బస్సు యాత్ర చేపట్టడంతో రోడ్డుకు ఇరువైపుల ప్రజలు బారులు తీసి జై జగన్ అంటూ జనం నీరాజనం పలికారు. సిఎం బస్సులో నుండే అభివాదం చేశారు. దీంతో ఎంతో ఆశగా ఉన్న ప్రజలకు నిరాశే ఎదురైంది. వేంప్లలెలోని రాయచోటి రోడ్డులో ఒక్క సారిగా కార్యకర్తలు జై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి బస్సు ఎదురుగా వెళ్లడంతో సిఎం జగన్ బస్సును ఆపి గేటు వద్దకు వచ్చి సతీష్ రెడ్డి

కుమారులైన రోషన్ నాగిరెడ్డి, తుషార్ నాగిరెడ్డిలను బస్సులోకి లాక్కొన్ని కార్యకర్తలకు అభివాదం చేసి లోపలి వెళ్లారు. వేంప్లలెలోని నాలుగు రోడ్ల కూడలి కొద్ది దూరం వరకు బస్సుపైకి ఎక్కి సిఎం జగన్ అభివాదం చేశారు. హనుమాన్ జంక్షన్ వద్ద వేముల మండలంకు చెందిన వేల్పుల రాము సిఎం జగన్ కు గజమాలతో సత్కరించడంతో అక్కడ కూడ సిఎం బస్సు పైకి వచ్చి అభివాదం చేశారు. సిఎం జగన్ వెంట బస్సులో ఎంపి అవినాష్ రెడ్డి, వైకాపా నేత సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలోకి దిగిన వైఎస్సార్‌సీపీ ..మేమంతా సిద్ధం పేరుతో.. సీఎం జగన్ బస్సు యాత్ర, బహిరంగ సభలకు శ్రీకారం చుట్టారు. కడప పార్లమెంట్ స్థానం పరిధిలో.. ప్రొద్దుటూరులో వైఎస్సార్‌సీపీ తొలి 'మేమంతా సిద్ధం' సభ నిర్వహించారు. సొంత జిల్లాలో సీఎం జగన్‌కు పార్టీ శ్రేణులు, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. తొలిరోజు బస్సు యాత్ర ముగించుకుని సభలో పాల్గొన్న సీఎం జగన్. ఈ క్రమంలో సముద్రంలా తరలివచ్చిన జనంతో ప్రొద్దుటూరు సభా ప్రాంగణం జనసంద్రమైంది. జయహో జగన్ నినాదాలతో ప్రొద్దుటూరు సభా ప్రాంగణం మార్మోగింది. సుపరిపాలనతో చేసిన మంచిని ప్రజలకు వివరించి.. ప్రత్యర్థుల మోసాలను ఎండగట్టారు. కూటమి వద్దు.. జగనన్న వన్స్‌మోర్ అని కడప వాసులు నినదించారు. జగనన్నను మళ్ల గెలిపించుకునేందుకు కడప జిల్లాలోని నియోజకవర్గాలన్నీ సిద్ధమంటూ గళం వినిపించారు.

## ఇడుపులపాయలో వైఎస్ సమాధివద్ద నివాళి

-ఎన్నికల ప్రచార బస్సుకు ప్రారంభం

-తల్లి విజయమ్మ ఆశిస్సులు తీసుకున్న జగన్

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్



జగన్ ఎన్నికల ప్రచార బస్సు యాత్రను ప్రారంభించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని తండ్రి వైఎస్సార్ సమాధివద్ద నివాళి అర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా తల్లి విజయమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. 21 రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలల్తో మేమంతా సిద్ధం పేరుతో బస్సుయాత్ర, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసిన జగన్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపారు. బస్సు యాత్ర

వేంపల్లి ,వీరపునాయునిపల్లి, ఉరుటూరు, యర్రగుంట, సున్నపురాళ్ల పల్లి మీదుగా నిర్వహించి ప్రొద్దుటూరులో సాయంత్రం నిర్వహించే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. అక్కడి నుంచి దువ్వూరు, చాగలమర్రి క్రాసింగ్ మీదుగా ఆళ్లగడ్డకు చేరుకుని అక్కడే రాత్రి బస చేస్తారని పార్టీ శ్రేణులు వెల్లడించారు. మేమంతా సిద్ధం పేరుతో జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభమైంది. గత ఎన్నికల కు ముందు ప్రతిపక్ష నేతగా అనేక హామీలను సీఎం జగన్ ఇచ్చారు. వాటిని నెరవేర్చకపోతే ఈ ఎన్నికల్లో ఓటడగనని అప్పుడే చెప్పారు. సంపూర్ణ మద్యపాన నిషేదం చేయకున్నా ఓటడగబోనని తెలిపారు. సీపీఎస్ ను వారంరోజుల్లో రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరిస్తానని చెప్పి.. జీపీఎస్ ను తెచ్చి ఉద్యోగులను త్రిశంకు స్వర్గంలో జగన్ ఉంచారు. వైసీపీకి 25కు 25 ఎంపి సీట్లు ఇస్తే ప్రత్యేక హోదా సాధించి తీరుతాం అన్నారు. రాజ్య సభ సీట్లు కలుపుకుంటే అంతకు మించి ఇచ్చినా హోదా ఊసే లేదు. అధికారంలోకి వచ్చాక హోదా విషయంలో వినతి పత్రాలకు మాత్రమే జగన్ పరిమితమయ్యారు మినహా కేంద్రం మెడలు వంచిందీ లేదు.. హోదా అడిగిందీ లేదు.

కాళ్లు, గెడ్డాలు పట్టుకోని హోదా కోసం బతిమాలగలం... తప్ప కేంద్రాన్ని ఎదిరించలేం అంటూ జగన్ చేతులెత్తేశారు. ప్రత్యేక హోదా సాధన కోసం అప్పట్లో టీడీపీ ఎంపీలు రాజీనామా చేయాలని పదే పదే ప్రశ్నలు అడిగారు. ఇప్పుడు హోదా అంశంపై జనానికి జగన్ ఏం చెపుతారంటూ విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. నేటికీ విశాఖ రైల్వే జోన్‌పై జగన్ నోరు మెదపిన పాపాన పోవడం లేదు. పోనీ అధికారంలోకి వచ్చాక ధరలను అలాగే ఉంచారా? అంటే అదీ లేదు. నిత్యావసరాల నుంచి విద్యుత్ చార్జీలు, బస్సు టికెట్ రేట్లను అనేక సార్లు ఇబ్బడి ముబ్బడిగా పెంచేశారు. పెరుగుతున్న నిత్యవసరాల ధరలను స్థిరీకరిస్తామని ఆఖరుకు జగన్ చేతులెత్తేశారు. పైగా మద్యపాన నిషేధం విధిస్తామని చెప్పారు. అది జరగకపోగా.. జే బ్రాండ్‌ల పేరిట సొంతంగా మద్యాన్ని తయారు చేసి మరీ జనాన్ని

# అమెరికా దౌత్యవేత్తకు భారత్ నోటీసులు జారీ

(మొదటి తరువాయి)

ఈ వ్యవహారంపై రిపోర్ట్స్ ను సూక్ష్మంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ఈ కేసులో పారదర్శకంగా విచారణ జరగాలన్నారు. ఇలా అగ్రరాజ్యం స్పందించడంపై భారత్ అభ్యంతరం తెలిపింది. ఢిల్లీలోని అమెరికా దౌత్యవేత్తకు భారత్ నోటీసులు జారీ చేసింది. యూఎస్ రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బేనాను పిలిచి ఈ విషయంపై మాట్లాడింది. బెర్బేనా బుధవారం ఢిల్లీ సౌత్ బ్లాక్ లోని భారత్ విదేశాంగ శాఖ ఆఫీస్ కు వచ్చారు. 30 నిమిషాలపాటు భారత్ అధికారులు.. బెర్బేనాతో మాట్లాడారు. భారత్ సౌర్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని సూచించింది. ప్రజాస్వామ్య దేశాల విషయంలో బాధ్యతతో వ్యవహారించాలని గట్టిగా చెప్పింది. లేదంటే దౌత్య బంధాలు దెబ్బతింటాయని పేర్కొంది. భారత్ లో స్వతంత్ర న్యాయవ్యవస్థ ఉందని స్పష్టం చేసింది. ఈ విషయాలపై మాట్లాడటం సరికాదని అమెరికాకు భారత్ తేల్చి చెప్పింది. ఇప్పటికే కేజ్రీవాల్ అరెస్ట్ పై జర్మనీ స్పందించింది. అప్పుడు కూడా భారత్ దీటుగా బదులిచ్చింది. భారత్ ప్రజాస్వామ్య దేశంగా



పేర్కొన్న జర్మనీ.. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విషయంలో పారదర్శకంగా విచారణ జరగాలని పేర్కొంది. భారత్ లోని చట్టపరంగా ఉన్న అన్ని మార్గాలను కేజ్రీవాల్ వినియోగించుకోవాలని సూచించింది. భారత్ అంతర్గత వ్యవహారంలో జర్మనీ తలదూర్చుడంపై కేంద్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జర్మనీ రాయబారికి నోటీసులు ఇచ్చింది. వివరణ కోరింది. ఇప్పుడు అమెరికాకు అదేరీతిలో బదులిచ్చింది.

# ప్రజల గొంతుక నామ

**-అరుదైన రికార్డు సృష్టించిన ఎంపీ నామ**
**-పార్లమెంట్ కు 88.3 శాతం హాజరు**
**-వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు సంధించిన నామ**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ఖమ్మం ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు అరుదైన రికార్డు నెలకొల్పారు. 17వ లోక్ సభకు తెలంగాణ నుంచి అత్యధిక రోజులు హాజరైన ఎంపీల్లో నామ నాగేశ్వరావు టాప్ లో ఉన్నారు. మొత్తం 273 రోజులకుగాను 241 రోజులు శాతం 88.3 ఆయన సభకు హాజరై.. వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు అడిగారు. నామా తర్వాత ఎక్కువ రోజులు హాజరైన వారిలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ఉన్నారు. ఈయన 240 రోజులు హాజరై 78 ప్రశ్నలు మాత్రమే అడిగారు. తెలంగాణ నుంచి అత్యధికంగా ప్రశ్నలు అడిగిన బీఆర్ఎస్ లోక్ సభ సభ్యుల్లో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఉన్నారు. ఆయన 194 రోజుల్లో 345 ప్రశ్నలు అడిగారు. తెలంగాణ ప్రాంత సమస్యలను ఖమ్మం జిల్లా ప్రజల ప్రజా ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పార్లమెంటులో గళం ఎత్తి దక్షిణాది రాష్ట్రాల నుంచి పార్లమెంటులో 88.3 % శాతం హాజరై తెలంగాణ, ఖమ్మం ప్రజల హక్కుల కోసం నిత్యం పోరాడి నెరవేర్చిన నేత నామ నాగేశ్వరావుకు అభినందనలు వెల్లువెత్తు తున్నాయి.పార్టీలకు అతీతంగా ఆదరించి,మళ్లీ ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించుకొని ఖమ్మం జిల్లా, తెలంగాణ ప్రయోజనాల కోసం మీ సేవలను పొందుతామని ప్రజలు అంటున్నారు.ఎంపీ పదవికి వన్నె తీసుకురావడమే కాదు తెలంగాణ రాష్ట్ర సాధన నాటి నుండి నేటి వరకు రాష్ట్రానికి, జిల్లాకు కేంద్రం నుండి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు కోసం పార్లమెంట్ లో రాష్ట్ర ప్రజల గొంతుకను వినిపించి



ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవాన్ని మరింతగా పెంచిన నాయకుడు నామ నాగేశ్వరరావు అని ప్రశంశలు అందుకుంటున్నారు. ఎన్నో సమస్యల పై ఎన్నో బిల్లుల పై పార్లమెంట్ లో జరిగిన చర్చల్లో పాల్గొని హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అద్భుతంగా మాట్లాడిన నామను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ తో గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గా మరోసారి ఆర్కే

తరంగాలు న్యూస్ తొర్రూర్

తొర్రూర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా మరోసారి ప్రముఖ న్యాయవాది ఆర్కే ఘనపురం రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు బుధవారం జరిగిన అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా కలువకొలను ప్రవీణ్ రాజు, ఉపాధ్యక్షులుగా అలువాల శ్రీశైలం,ట్రేసరర్ గా తొనుకునూరి సైదులు, జాయింట్ సెక్రటరీగా తాటికొండ కృపావతి, స్పోర్ట్స్ సాంస్కృతిక సెక్రటరీగా మాదగాని నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా విజయ, బొర్రా కుమార్ లు ఈ దఫా ఆఫీసు బియరర్లు గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలలో అధికారులుగా రావుల రఘురామ్ రెడ్డి, వల్లపు ఐలోని వ్యవహరించి అభ్యర్థులను



ప్రకటించారు, ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బార్ సభ్యుల సంక్షేమానికి, పౌరహక్కుల రక్షణకు పాటుపడుతూ తొర్రూర్ కోర్టు పరిధి ప్రజలకు విలువలతో కూడిన న్యాయ సేవలను అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమములో సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న,వల్లపు మహేష్,వల్లపు మధుసూదన్, పొడకంటి యాకామ్రం, మైలాపాక అశోక్,దరావత్ నగేష్, లింగాల శ్రీనివాస్, బానొత్ లాలు, జెల్ల భాస్కర్, జనార్ధన్, యాకేందర్, నర్కుటి గోపాల్, గంపల ప్రవీణ్, బాశిపంగు వెంకటేశ్వర్లు, క్లర్కులు తదితరులు పాల్గొన్నారు...

## పూలే, అంబేద్కర్ జయంతి కరపత్రాలను ఆవిష్కరించిన పొదెం వీరయ్య

తరంగలు //భద్రాచలం టౌన్ //

ఈరోజు స్థానిక భద్రాచలం లోని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య క్యాంప్ ఆఫీస్ లో మహాత్మ పూలే అంబేద్కర్ జయంతుల కరపత్రాలను సంఘ రాష్ట్ర బాధ్యులు దామల సత్యనారాయణ జిల్లా బాధ్యులు అల్లాడి పాల్ రాజ్ లతో కలిసి ఆవిష్కరించడం జరిగింది, ఆవిష్కరించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఈ దేశంలో మహాత్మ జ్యోతిబాపూలే బాబాసాహెబ్ అంబేద్కర్ లా జయంతులను నిర్వహించడం చాలా ఆనందదాయకమని వారి కృషి వల్లే ఈరోజు మనం సమాజంలో గౌరవించబడుతున్నామని వారు తెలిపినారు,ప్రతి ఒక్కరు కూడా పూలే,అంబేద్కర్ లా ఆశయాలను నెరవేర్చే దిశగా పయనించాలని వారు అందర్నీ కోరినారు, అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూడా పూలే అంబేద్కర్ల జయంతులను నిర్వహిస్తున్నామని తెలిపారు భద్రాచలంలో సరోజినీ వృద్ధాశ్రమంలో ఏప్రిల్ 14న అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని భద్రాచలం బాధ్యులు అల్లాడి పాల్ రాజ్ తెలిపారు,ఈ కార్యక్రమంలో బసవరాజు




టౌన్ ఎస్సీ సెల్ నాయకులు రెడ్డి, కాపుల శ్రీను,మరియు తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావు మాజీ పిఎ అరెస్ట్

**- తమకు సంబంధం లేదని హరీష్ కార్యాలయం వెల్లడి**

తరంగలు -హైదరాబాద్,

తెలంగాణలో మరో కేసు సంచలనంగా మారుబోతోంది. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్స్‌లో గోల్‌మాల్ జరిగిందని కేసు రిజిస్టర్ అయింది. ఇందులో మాజీ మంత్రి హరీష్‌రావు వ్యక్తిగత సిబ్బంది అరెస్టు కావడం కేసులో కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నలుగుర్ని అరెస్టు చేశారు. వారిలో హరీష్‌రావు పీఏ నరేష్ ఉన్నాడు. జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం స్పందించింది. 'హరీష్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేసిండనే వార్తతో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించింది. వాస్తవం ఏమిటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్‌గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ రావు కార్యాలయంలో పని చేసే వారు. ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలు డిసెంబర్ 5న ఆదేశాల ప్రకారం, ఆ ఆఫీస్‌ను తర్వాత రోజు రోజున మూసివేసి, సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్ అనే వ్యక్తితో హరీశ్ రావు కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. అయితే ఆఫీసు మూసివేసే క్రమంలో ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన వెంట తీసుకువెళ్లినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే మా కార్యాలయం స్పందించి, నరేష్ అనే వ్యక్తిపై ఆనాడే నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. చట్ట ప్రకారం, తగు చర్యలు తీసుకోవాలని కోరాం. కాబట్టి, ఆ వ్యక్తితో హరీశ్ రావుకి గానీ, కార్యాలయానికి గాని ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. ఈ వాస్తవాలు గుర్తించకుండా తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఒక వ్యక్తి చేసిన తప్పును, మొత్తం కార్యాలయానికి వర్తింపచేయడం బాధాకరం. ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మా కార్యాలయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా, ఎన్నో విధాలుగా సహాయంపడింది. ఈ విషయం అందరికి తెలిసిందే. వాస్తవాలు గుర్తించాలని కోరుతున్నాం.' అంటూ ప్రకటన రిలీజ్ చేశారు.

## మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ ను పరామర్శించిన చల్లా



తరంగాలు /పరకాల:

కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వరంగల్ జిల్లా రైతుబంధు మాజీ కో ఆర్డినేటర్ బొల్లే బిక్షపతి ని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బిక్షపతి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. చల్లా ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో నడికుడ మండల దురిశెట్టి చంద్రమౌళి తదితరులు ఉన్నారు

## బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీగా శనిగరపు రాజు నియామకం

తరంగాలు /నడికూడ:

హన్మకొండ జిల్లా నడికుడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు రాజు ను వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ గా బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ బహుజన సిద్ధాంత కర్త మంద ప్రభాకర్ నియమించడం జరిగింది. ఈసందర్భంగా శనిగరపు రాజు మాట్లాడుతూ పార్లమెంట్ బాధ్యతను స్వీకరిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు నామీద నమ్మకం తో



పార్లమెంట్ బాధ్యతను ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలుపు దిశగా తీసుకెళ్తూ, ఈ బహుజన రాజ్యాధికార పోరాటంలో తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బహెన్ జీ కుమారీ మాయావతి నాయకత్వంలో భారత రాజ్యాంగ రక్షణ పోరాటంలో భాగస్వామ్యమవుతున్నందుకు గర్వపడుతున్నానన్నారు. తన నియామకానికి సహకరించి, వెన్నంటి ఉండి బలపరిచిన రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ నాయకులకు, ప్రతి ఒక్క కార్యకర్తకు పేరు పేరునా శనిగరపు రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు ట్రెయినింగ్ ఏదీ

**-నియామక పత్రాలతోనే మభ్య పెడితే ఎలా**
**-మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత ప్రవీణ్**

తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆర్భాటంగా 614 మందికి ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిందని, కానీ 40 రోజులైనా వారిని ట్రెయినింగ్‌కు పిలువకపోవడంతో త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని బీఆర్ఎస్



కీలక నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఈ మేరకు నియామక పత్రం అందుకుని ట్రెయినింగ్ కోసం ఎదురుచూస్తున్న ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ రాసిన లేఖను ఆయన తన పోస్టుకు జత చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన చేతిలో ఏమీ లేదని చెప్పినట్టుగా బాధితులు ఆవేదన చెందుతున్నారని తను ఎక్స్‌లో పోస్ట్ చేసిన లేఖలో ఉన్న అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉన్నదా అని ప్రశ్నించారు. అది (ప్రభుత్వం) కనిపిస్తే దయచేసి దాని జాడ చెప్పిండంటూ వ్యంగ్య ధోరణిలో తన ఎక్స్ ఫాలోవర్స్‌ను కోరారు.

## 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో 5కె రన్

తరంగాలు-ఎల్లారెడ్డి,

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. ఎల్లారెడ్డి




ఆర్డీవో, జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గ అసిస్టెంట్, రిటర్నింగ్ అధికారి మన్నే ప్రభాకర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, ఆర్ఐ శ్రీనివాస్, రెవెన్యూ, పోలీస్ శాఖలతో పాటు వివిధ ప్రభుత్వశాఖల అధికారులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# అభినందనలు... రివార్డ్...

**ఉత్తమంగా విధులు నిర్వహించిన మణుగూరు టిఎస్పి కానిస్టేబుల్ వినయ్, కానిస్టేబుల్ సనైను అభినందించిన డిఎస్పి రవీందర్ రెడ్డి సీఐ సతీష్ కుమార్.**




పినపాక/తరంగాలు

మణుగూరు మండలం కొండాయిగూడెం లో హెూలీ పండుగ నేపథ్యంలో గోదావరి ప్రాంతంలో నదిలో స్నానానికి దిగి మునిగిపోతున్న ముగ్గురు వ్యక్తులను ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కాపాడిన సంఘటనలో ఏఆర్ కానిస్టేబుల్ వినయ్ తో పాటు లోకల్ పోలీస్ సనైకు డిఎస్పి రవీందర్ రెడ్డి క్యాష్ రివార్డ్ అందజేశారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**-ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**-మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్**



తరంగాలు/ మహబూబాబాద్

ములుగు నియోజకవర్గ ఏటూరునాగారం మండల కేంద్రంలోని మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాజీ కేంద్ర మంత్రి వర్యులు కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఈ సందర్భంగా మంత్రి వర్యులు సీతక్క బలరాం నాయక్ మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు గ్రామ,మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఎండిన పంటలకు పరిహారం చెల్లించాలి

**-దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**



తరంగాలు మెదక్,

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువొచ్చిందని, ఎండిన పంట పొలాలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని నర్సంపల్లి తండాలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుంచి వ్యవసాయం మీద ఆధారపడి బతికే రైతు కుటుంబాలు పంటలు ఎండిపోవడంతో ఎంతో నష్టపోయారన్నారు. పంట పొలాలను కాపాడటానికి ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలని, అది మరిచి ప్రతిపక్ష నాయకులను చేర్చుకోవడానికి పార్టీ గేట్లు ఎత్తుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసా, రుణమాఫీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత మరి కరెంటు కూడా సక్రమంగా రావట్లేదు..ఇప్పటికైనా నీళ్లు విడిచి పంటలను కాపాడాలని అన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి 15 వేల రూపాయలు పరిహారం అందించాలన్నారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ నుంచి పంట పొలాలకు నీళ్లను విడుదల చేసి వాగు వంకలు, చెరువు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి

**-సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు**






పినపాక/తరంగాలు

సెంటర్ ఆఫ్ ట్రేడ యూనియన్ (సిఐటియు) మణుగూరు కమిటీ ఆధ్వర్యంలో. పెట్రోల్ బంకులు. కార్ షోరూమ్ లో. బట్టల షాపుల్లో. పని చేసిన కార్మికులను.సర్వే చేసి. వారి సమస్యలపై సంతకాల సేకరణ చేశారు.ఈ సందర్భంగా. సిఐటియు జిల్లా నాయకులు సత్ర పల్లి సాంబశివరావు.మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్కు 1948 కనీస వేతనాలు చట్టం ఆధారంగా కనీస వేతనాలు నిర్ణయిస్తూ 2024 జనవరి 29న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. 2002 మార్చి 31 లో అభ్యంతరాలు. సూచనలు తెలియజేయమని కార్మిక సంఘాలకు జీవోలు పంపారు. సదురు జీవాలను పరిశీలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెరిగిన ధరలకు ఆధారంగా పెంచలేదు. ఈ నిర్ణయం కార్మికులు కడుపులు కొట్టి. యజమానుల బొజ్జలు నింపే విధంగా ఉన్నది. కార్మికుల కనీస వేతన అవసరాలు కూడా పరిగణంలోకి తీసుకోలేదు కార్మిక సంఘాల డిమాండ్లను పక్కనపెట్టి కనీస వేతనాల సలహా మండలి( 2014 -2023) సూచనలు కూడా పట్టించుకోలేదు యజమాన్యం సంఘాలు తలగ్గినట్టుగా ఉంది. కొత్త సీసాలో పాత సారా మాదిరి పాత జీవులు మూల వేతనానికి పెరిగిన డిఏ పాయింట్లు రేట్లు కలిపి కొత్తగా మూల వేతనాలు నిర్ణయించింది. దీనివల్ల కార్మికుల వేతనాలు ఏమాత్రం పెరగక పోగా పెరిగిన ధరల ప్రకారం చూస్తే ఇంకా బాగా తగ్గాయి ఈ విధానాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఆక్ట్రాయిడ్ ఫార్ములా. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం శాస్త్రీయంగా కనీస వేతనాలు నిర్ణయించాలని కోరుతున్నది. పెరిగిన ధరల ఆధారంగా కనీస వేతనం. 26 వేల రూపాయలు తగ్గకుండా నిర్ణయించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో. ఎం హేమంతరావు. ప్రసాద్. వినోద్. సాయి కుమార్. హెచ్పి పెట్రోల్ బంకు కార్మికులు. ఇండియన్ పెట్రోల్ బంక్ కార్మికులు. మారుతి సుజుకి కారు. కార్మికులు. హెూండా షోరూం కార్మికులు. బట్టల షాప్ పనిచేసే కార్మికులు. పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో అన్నివర్గాలకు అన్యాయం

**పలమనేరు ప్రజాగళం సభలో చంద్రబాబు**




తరంగాలు -చిత్తూరు,

ఐదేండ్ల జగన్ వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా పలమనేరులో ప్రజాగళం పేరిట ప్రచార యాత్రను బుధవారం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఉమ్మడి చిత్తూరులో 25 ప్రాజెక్టులను రద్దు చేసినా జగన్‌ను రాయలసీమ లోకి రానివ్వద్దని పిలుపునిచ్చారు. ఒక్క సీమ ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని, తన స్వార్థం కోసం ఒక తరాన్ని నాశనం చేశాడని ఆరోపించారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ప్రజలపై పన్నుల పేరటి పిడిగుద్దులు గుద్దాడని విమర్శించారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ముసుగువీరుడు బయటకు వస్తున్నాడని జగన్ ఎన్నికల ప్రచారం సందర్భంగా వ్యాఖ్యనించారు. రైతులకు సబ్సీడీలు, పొలాలకు నీళ్ల , బిందు సేద్యం పరికరాలు అందించలేదని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల బతుకుల్లో చీకటి నింపిన వ్యక్తులను గుర్తించాలని కోరారు. రాయలసీమ ఒకప్పుడు రతనాల సీమాగా వెలుగొందిదని, నేడు ఎడారిగా మారే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. సీమ సాగునీటి రంగంలో ఎన్టీఆర్ మార్పు తెచ్చారని , తెలుగుగంగ , హంద్రీనీవా, నగరి, గాలేరును ప్రారంభించారని గుర్తు చేశారు.

# దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజనాల పంపిణీ

**-గంట రాధా సేవలను కొనియాడిన పిల్లర్ శెట్టి హరిబాబు**



పినపాక/తరంగాలు

దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి గ్రామంలో ఉచిత భోజనాలు ఏర్పాటు చేసినట్లు చైర్మన్ గంట రాధా తెలిపారు. బుధవారం పెద్దపెల్లి గ్రామంలో సుమారు 300 మందికి భోజనాలు తయారు చేయించి వడ్డించామన్నారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా పిల్లారి శెట్టి హరిబాబు లైన్స్ క్లబ్ పెద్దలు రాజయ్య నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు లైన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు మాట్లాడుతూ దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంట రాధా పేదలకు ఆకలితో బాధపడుతున్న వారికి శాసశక్తుల భోజనాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు వర్షం ఎండ చలి కాలాలను అని తేడా లేకుండా ఆకలితో బాధపడుతున్న వారు ఎక్కడున్నా సరే భోజనం పొట్లాలు అందిస్తున్నారని కొనియాడారు. ఆమె ధైర్య సాహసలను చైర్మన్ రాధ మాట్లాడుతూ సహాయ సహకారాల అందిస్తున్న దాతలకు ట్రస్టు సభ్యులను అభినందించారు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గంటా శ్రీహరి అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తం కావాలి



తరంగాలు -కొత్తగూడెం,

జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అధికారులు హెచ్చరించారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువ అయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు

# సఖీ జాతీయ మహిళా మండలి లో చేరికలు

**నూతన ఐడీ కార్డుల జారీ చేసిన ఫౌండర్ చైర్మన్ నరాల సత్యనారాయణ**





పినపాక/తరంగాలు

సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని రాజపేటలో సఖి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ, జాతీయ అధ్యక్షురాలు ఇటికాల మాధవి ఆధ్వర్యంలో నూతన ఐడి కార్డులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా నరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో 50 మంది మహిళలు సఖి మహిళా మండలిలో చేరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రాగం కుసుమ, జాతీయ ఉపాధ్యక్షురాలు మహమ్మద్ షమీం, మల్లు స్వరూప, జాతీయ కార్యదర్శి పూజారి జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి దేరంగుల సుజాత, మండల అధ్యక్షురాలు వేముల స్వరూప, కార్యదర్శి యుకి జ్యోతి, పాల్వంచ మండల అధ్యక్షురాలు విప్పా సుజాత తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి ని కలిసిన మాలసంఘాల అధ్యక్షులు డా"పసుల రాంమూర్తి

తరంగాలు/వరంగల్ టౌన్:

కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో మాలల మద్దతు

ఎస్ సి వర్గీకరణ కు మద్ధతు తెలిపిన బీజేపీ ని ఓడించాలి



హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగృహం లో మాల సంఘాల అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలిశారు పలు సమస్య లపై వినతి పత్రం అందచేశారు.రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపడం మరియు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కు పూర్తి స్థాయి కమీషనర్ ని నియమించి, సంవత్సర కాలంగా ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉన్న ఎస్సీడిడి పథకాల నిధులను వెంటనే విడుదల చేసి లబ్ధిదారులకు న్యాయం చేయుట గూర్చి విజ్ఞప్తి.చేశారు మేము తెలంగాణ మాల సంఘాల సమైక్య తమరి దృష్టికి తేవడం ఏమనగా మార్పును ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనకు రావాలని పూర్తి త్రికరణ శుద్ధితో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు తిరిగి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మా వంతు కృషి సఫలీకృతమైనందుకు మరియు ప్రస్తుతం జరగబోవు లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలు మాల సంఘాల సమైక్య భేశరతుగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి సమైక్య ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది.ప్రస్తుత తరుణంలో భారతదేశం లో రాజ్యాంగం కాపాడబడాలంటే ఎస్సీ/ఎస్టీల రక్షణ సమగ్ర అభివృద్ధి జరగాలంటే హిందుత్వవాదుల కబంధ హస్తాల నుండి దేశాన్ని సుభిక్షంగా ఉంచాలంటే తప్పకుండా రాహుల్ గాంధీ మరియు మల్లికార్జున కార్గే నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి మరియు ఇండియా కూటమికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పాలనకు తెచ్చే బాధ్యత దేశంలోని ప్రతి ఓటర్కు ఉందన్న నగ్న సత్యాన్ని గ్రహించిన మాల సంఘాల సమైక్య రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కంటే ఎక్కువ పని చేయాలని నిర్ణయించడం జరిగింది అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో తమరి సారథ్యంలో ఆరు గ్యారెంటీ లతోపాటు ప్రత్యేకంగా ఎస్సీ/ఎస్టీలకు చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో అనేక సంక్షేమ పథకాలు ప్రకరించారు. దాంతోపాటు అసెంబ్లీలో కులగరణ చేస్తామంటూ తీర్మానం చేసి ఎస్సీ/ ఎస్టీ వర్గాల రిజర్వేషన్ల పెంపుకు పునాదులు వేశారు.ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల రక్షణకు పెద్దపీట వేసే కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ /ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద బాధితులైన ఎస్సీలకు సత్వర న్యాయం, ఉపశమనం మరియు పునరావసం అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అందించాల్సిన తక్షణ సహాయం నిధులు గత సంవత్సరం డిసెంబర్ నుండి నేటి వరకు పెండింగ్ లో ఉన్నాయి గతంలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ అంశాన్ని జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో రూపాయలు రూ 4 కోట్లు ఓసారి, మరోసారి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణ పై ఎస్సీ/ఎస్టీ కేసు నమోదుకై సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో రూ 2 కోట్ల 25 లక్షలు ఓసారి మరియు మరో రూ 6 కోట్ల 75 లక్షలు విడుదల చేశారు. కానీ ప్రస్తుతము దాదాపు రూ 20 కోట్లకు పైగా ఎస్సీ/ఎస్టీ బాధితుల ఉపశమనం నిధులు ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్నవి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మానిటరింగ్ 9 కోట్ల రూపాయలు రెండు నెలల క్రితం పంపగా ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉండి ఈనెల 18వ తేదీన ఐదు కోట్ల రూపాయలకు గాను బడ్జెట్ రిలీజ్ ఆర్డర్(బి) ఇవ్వడం జరిగింది కానీ ఏ ఎస్ ఓ ఇంతవరకు రాలేదు దీనివల్ల ఎస్సీ/ఎస్టీ అత్యాచార బాధితులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు.దీంతో పాటు ఎంతో ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా నిధి పథకం కింద విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని అర్హతలు పొంది షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హామీతో విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్న తెలంగాణ విద్యార్థులకు గత రెండు మూడు సంవత్సరాలుగా దాదాపు రూ 18 కోట్లు నిధులు రాష్ట్ర ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉండడంతో విదేశాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు తమ చదువులను మధ్యలో ఆపే దీనస్థితిలో ఉన్నారు. గత ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టామని గొప్పలు చెప్పుకుంటున్నారు, కానీ ఆ ప్రపంచ ప్రజాతంత్ర మేధావి జీవిత చరిత్రకు సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచనలు ప్రసంగాలు 18 సంపుటాలు 22 పుస్తకాలు తెలుగులో పునర్ ముద్రన చేయుటకు ఎస్సీ.డి.డి వారు రూపాయలు 38 లక్షలు విడుదల చేయాలంటూ ఆర్థిక శాఖకు ఫైల్ గత సంవత్సరంలో ఆర్థిక శాఖకు పంపించారు కానీ అది నేటికీ పెండింగ్లో ఉండడంతో రాష్ట్ర ప్రజలకు ఆ మహనీయుని రచనలు/ ప్రసంగాలు అందుబాటులో లేకుండా పోవడంతో ఈ తరం సమాజానికీ ఆ మహనీయుని జీవిత చరిత్ర తెలుసుకోలేక పోతున్నారు. ఈ మూడు పథకాలే కాక మిగతా పథకాల పరిస్థితి కూడా ఇదే మాదిరిగా ఉంది కావున ఈ ప్రజా పాలనలో ప్రభుత్వం ఎస్సీ)ఎస్టీల సంక్షేమం పట్ల పూర్తి చిత్తశుద్ధితో ఉంది కాబట్టి వెంటనే షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ఎస్సీ/ఎస్టీల పట్ల పూర్తి నిబద్ధత గల అధికారులకు పూర్తిస్థాయి కమిషనర్ బాధ్యతలను అప్పచెప్పి, ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్న ఎస్సీ సంక్షేమ పథకాల నిధులను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేస్తూ లబ్ధిదారులకు పూర్తి అండగా మేము ఉన్నామని భరోసా కల్పించగలరని కోరుకుంటూన్నాము ఈ కార్యక్రమం లో డా పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షులు, మాల మహానాడు ఆఫ్ ఇండియా ,బత్తుల రాం ప్రసాద్ ,మాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జంగా శ్రీనివాస్ తెలంగాణ మాల వారియర్స్ ఫౌండర్ రాష్ట్ర ప్రెసిడెంట్ మేక వెంకన్న దాసండ్ల ప్రభాకర్ మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి మేకల ప్రవీణ్ చెతన్ విజయ మన్నె గీత తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధిగా "అడ్వకేట్ బర్ల సహదేవ్"





తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

హనుమకొండ లోని జిల్లా కాంగ్రెస్ భవన్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పౌల్ పిసిసి అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి హాజరై వరంగల్ జిల్లా లో అధికార ప్రతినిధులను నియమించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలం చేన్నారం గ్రామానికి చెందిన అంబేద్కర్ వాది అడ్వకేట్ బర్లా సహదేవ్ ను వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అడ్వకేట్ బర్ల సహదేవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ వాదాన్ని ముందుకు తీసుకెళ్లి అంబేద్కర్ సంఘాలలో క్రియాశీలక పాత్ర పోషించి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొన్నందుకు సముచితమైన స్థానం కల్పించినందుకు ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పౌల్ , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, పిసిసి అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి, జిల్లా నియోజకవర్గ మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . నాకు ఇచ్చిన పదవికి అంకితభావంతో పనిచేస్తూ ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా వరంగల్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం నిరంతరం పనిచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఎటిఎంల వెక్కిరింపు




తరంగాలు–హైదరాబాద్,

ఏటీఎంల్లో డబ్బుల్లేక ఖాతాదారులు విలవిలలాడుతున్నారు. డబ్బులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని రోజులుగా ఇదే పరిస్థితని, దీంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు ఖాతాదారులు పేర్కొంటున్నారు. వరుస సెలవుల కారణంగా ఎటిఎంల ముందు నో క్యాష్ బోర్డు దర్శనమిస్తోందని అన్నారు. బ్యాంకుల్లో ఎక్కడ చూసినా జనాలు బారులు తీరారు. ఏటీఎంల్లో డబ్బులు లేకపోవడంతో బ్యాంకుల్లోని ఖాతాదారులు కిటకిటలాడుతున్నారు. హైదరాబాద్ నగరంలో ఎటు చూసినా ఖాళీ ఏటీఎంలే దర్శనమవుతున్నాయి. పోటాపోటీగా పలు కంపెనీలు, బ్యాంకర్లు ఏటీఎంలను అమర్చారు. కాని ఎక్కడ చూసినా డబ్బులు మాత్రం ఉండవు. పెద్ద నోట్ల రద్దు మూలంగా తమకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంతకుముందు తాము ఇబ్బందులు పడేవాల్లం కాదని ఖాతాదారులు గోడు వెల్లబోసుకున్నారు.

# బిజెపి రైతు రుణమాఫీ గురించి మాట్లాడడమా

**–దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది**

**–ఈటెల రాజేందర్ వ్యాఖ్యలపై మండిపడ్డ కెటిఆర్**



తరంగాలు–హైదరాబాద్

మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులు రైతు రుణమాఫీ గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటదని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. ఈటల రాజేందర్.. హుజురాబాద్, గజ్వేల్‌లో ఓడిపోయి.. ఇక్కడ టికెట్ తెచ్చుకున్నాడు. మేడ్చల్‌లో రాజేందర్ మాట్లాడుతూ రైతులపై ప్రేమ కురిపించాడు. 2 లక్షల రుణమాఫీ ప్రకటిస్తే నేను పోటీ నుంచి తప్పుకుంటాను అని కాంగ్రెస్ సర్కార్‌కు సవాల్ విసిరాడు. ఆయన టీఆర్ఎస్‌లో ఉన్నా అనుకుంటున్నాడు. బీజేపోళ్లు రైతు రుణమాఫీ గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటది. మోదీ 10 ఏండ్లలో పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిండు. ఎవరివి అంటే.. బడా బడా బాబులు, కార్పొరేట్ సేట్లు, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు, అదానీ, అంబానీల రుణాలు మాఫీ చేసిండు. అలాంటి పార్టీలో కూర్చొని రుణమాఫీ గురించి మాట్లాడితే చాలా చండాలంగా, దరిద్రంగా ఉందని ఈటల రాజేందర్‌పై కేటీఆర్ విరుచుకుపడ్డారు. దమ్ము, ధైర్యం ఉంటే.. మోదీ ప్రభుత్వం కంటోన్మెంట్, మల్కాజ్‌గిరికి ఏం చేసిందో చెప్పి ఓటు అడుగు. ఈ పదేండ్లలో ఏం చేసిండ్రు అనిగట్టిగా అడిగితే జై శ్రీరాం అంటున్నరు. అది తప్ప ఏం లేదు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో 11,560 కోట్ల రూపాయాలు ఇవాళ బీజేపీ ఖాతాలో ఉన్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఒకాయన వద్ద రూ. 60 కోట్లు తీసుకొని బయటకు పంపింది వాస్తవం కాదా..? మోదీ నీతిమంతుడు అని అంటున్నారు. ఎందుకు నీతిమంతుడు 609 స్థానంలో ఉన్న అదానీని 2 స్థానంలో కూర్చోబెట్టినందుకా మోదీ నీతిమంతుడా..? అని ప్రశ్నించారు. బీజేపోళ్లు గోస ముఖం పెట్టంగానే ఆగం కాకండి. రాజేందర్ మంచి డైలాగులు కొడుతారు. హుజురాబాద్‌లో సాదుకుంటారా.. సంపుకుంటారా అని డైలాగులు వేశారు. ఓటు వేసిన పాపానికి హుజురాబాద్‌ను మళ్లీ చూడలేదు. రాగిడి లక్ష్మారెడ్డికి రాజేందర్‌లాగా సీనియార్టీ లేకపోయినా.. సీన్సియారిటీ ఉంది. కాంగ్రెస్, బీజేపీల నుంచి పోటీ చేస్తున్న ఆ ఇద్దరు కేసీఆర్ వద్ద పదవులు పొంది వెన్నుపోటు పొడిచి పోటీలో నిలబడ్డారు. కష్టకాలంలో కేసీఆర్ వెంట నడుస్తున్నా లక్ష్మారెడ్డిని గెలిపించాలి. ఇక్కడ లక్ష్మారెడ్డి కాదు.. కేసీఆర్ నిలబడ్డారు అని గెలిపించాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం

**–పెళ్లి ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం**





తరంగాలు–సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆందోల్ మండలం మన్సాన్‌పల్లి శివారులో పెళ్లి బృందంతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు ముమ్మరం

**-15మంది అధికారుల చేతుల్లో ఎస్ఐబి**



తరంగాలు -హైదరాబాద్,

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు పోలీసులు ముమ్మరం చేశారు. 15 మంది అధికారులు చెప్పు చేతుల్లో ఎస్ఐబీ కీలుబొమ్మగా మారింది. అధికారులు ఎస్ఐబి కంట్రోల్ చేసినట్లుగా గుర్తించారు. రిటైర్డ్ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు ఒక మాజీ డీఐజీ నేతృత్యంలో ఎస్ఐబీ నడిచింది. ముగ్గురు మాజీ ఎస్పీలు, ఐదుగురు అదనపు ఎస్పీల కంట్రోల్‌లో ఎస్ఐబీ నడిచింది. అదనపు ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. రిటైర్డ్ అయిన తర్వాత కూడా ముగ్గురు అదనపు ఎస్పీలు, ఐదుగురు డిఎస్పీలు అక్కడే తిష్ట వేశారు. ప్రణీత రావు నేతృత్వంలో మాజీ అధికారులు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. ప్రణీతరావుకి పూర్తిగా ఐదుగురు ఇన్స్పెక్టర్లు సహకరించినట్లు గుర్తించారు. ఎస్ఐబిలో మొత్తం 38 మంది సిబ్బందితో ప్రణీత్‌రావు లాగర్ రూమ్ నడిపారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో పలువురి నంబర్లను ట్రాప్ చేసిన మాజీలు.. రిటైర్డ్ అయిన అధికారులు ఓఎస్డీ పేరుతో ఎస్ఐబీలో చలామణి అయ్యారు. సర్వీస్‌లో ఉన్న అధికారుల పేర్లతో ఓఎస్డీలు అక్రమాలను సిట్ గుర్తించింది. ప్రణీత్ రావుకి సహకరించిన వారందరినీ విచారించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ తీయడం జరిగింది

**- ర్యాలీ డాక్టర్ అభినవ్**
**- ప్రజలకు అవగాహనా కలిపించిన డాక్టర్ అభినవ్**
**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కన్నాయిగూడెం**







తరంగాలు / కన్నాయిగూడెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కన్నయగూడెం వైద్య సిబ్బందిచే ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ తీయడం జరిగింది. ఈ యొక్క ర్యాలీని వైద్యాధికారి డాక్టర్ అభినవ్ ప్రారంభించారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ఉద్దేశించి వైద్యాధికారి డాక్టర్ అభినవ్ మాట్లాడుతూ,

క్షయ వ్యాధి రెండు వారాలకు పైబడి దగ్గు రావడం, దగ్గినప్పుడు చాతిలో నొప్పి రావడం, దగ్గినప్పుడు తెమడతో పాటుగా రక్తపు చారలు రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, మలబద్ధకం, సాయంత్రం పూట జ్వరం రావడం, రాత్రులందు చెమటలు పట్టి బట్టలు తడవడం, వంటి మొదలగు లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ యొక్క లక్షణాలు ఎవరికైనా కనిపించినప్పుడు వెంటనే వారి సమీపంలోని ఆశా కార్యకర్తకు గాని ఏఎన్ఎం కి గాని తెలియ చేసినట్లయితే, తెల్లవారుజామున మొదటి ఉమ్మి తెమడ పరీక్షతో వ్యాధి నిర్ధారణకు రావాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ల్యాబ్లో పరీక్ష చేయడం జరుగుతుందని , నిర్ధారణ అయిన తర్వాత వారు ఇంటి వద్దనే ఉండి పూర్తి చికిత్స ఉచితంగా ప్రభుత్వం ద్వారా అందించబడుతుందని తెలిపారు. క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. క్షయ వ్యాధి ప్రభుత్వం ద్వారా ఇచ్చిన మందులతో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు నోటికి రుమాల్ అడ్డం పెట్టుకోవాలని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయకూడదని తెలిపారు. పోషకాహారం తీసుకోవాలని మాంసకృత్తులు ఉన్న ఆహార పదార్థాలు తీసుకున్నట్లయితే త్వరగా జబ్బు నుండి విముక్తులు అవుతారని తెలిపారు. వేసుకునే మందులు క్రమ పద్ధతిలో కోర్సు పూర్తయ్యే వరకు వేసుకోవాలని మధ్యలో ఆపకూడదని తెలిపారు.

# జగన్ బస్సుయాత్రకు జననీరాజనం

**-భారీగా తరలివచ్చిన ప్రజలు**
**-అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం**
**-ప్రొద్దుటూరు సభలో మర్మోగిన నినాదాలు**



తరంగాలు -కడప,

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం పేరుతో నిర్వహించిన బస్సు యాత్రకు ప్రజలు నిరాజనం పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర బుధవారం ఇడుపులపాయి నుండి ప్రారంభమైంది. కడప జిల్లా వేంపల్లె మండలంలోని ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ నుంచి మధ్యాహ్నం 1.40 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. అంతకముందు సిఎం జగన్ తన తండ్రి వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతీమణి భారతి రెడ్డి, పార్టీ నేతలతో కలిసి ప్రార్థనలు చేసి నివాళులర్పించారు. విజయమ్మ ప్రత్యేక ప్రార్థన చేసి కుమారుడైన సిఎం జగన్ రెడ్డికి ఆశీస్సులు అందించారు. అనంతరం జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. దీంతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మేమంతా సిద్ధం పేరుతో ఇడుపులపాయ నుండి మారుతి నగర్, వీరన్నగట్టుపల్లె, కుమ్మరాంపల్లె మీదుగా వేంపల్లెకు 2.30 నిమిషాలకు చేరుకున్నారు. జగన్ రెడ్డి బస్సు యాత్ర చేపట్టడంతో రోడ్డుకు ఇరువైపుల ప్రజలు బారులు తీసి జై జగన్ అంటూ జనం నీరాజనం పలికారు. సిఎం బస్సులో నుండే అభివాదం చేశారు. దీంతో ఎంతో ఆశగా ఉన్న ప్రజలకు నిరాశే ఎదురైంది. వేంపల్లెలోని రాయచోటి రోడ్డులో ఒక్క సారిగా కార్యకర్తలు జై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి బస్సు ఎదురుగా వెళ్లడంతో సిఎం జగన్ బస్సును ఆపి గేటు వద్దకు వచ్చి సతీష్ రెడ్డి కుమారులైన రోషన్ నాగిరెడ్డి, తుషార్ నాగిరెడ్డిలను బస్సులోకి లాక్కొన్ని కార్యకర్తలకు అభివాదం చేసి లోపలి వెళ్లారు. వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలి కొద్ది దూరం వరకు బస్సుపైకి ఎక్కి సిఎం జగన్ అభివాదం చేశారు. హనుమాన్ జంక్షన్ వద్ద వేముల మండలంకు చెందిన వేల్పుల రాము సిఎం జగన్ కు గజమాలతో సత్కరించడంతో అక్కడ కూడ సిఎం బస్సు పైకి వచ్చి అభివాదం చేశారు. సిఎం జగన్ వెంట బస్సులో ఎంపి అవినాష్ రెడ్డి, వైకాపా నేత సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలోకి దిగిన వైఎస్సార్‌సీపీ ..మేమంతా సిద్ధం పేరుతో.. సీఎం జగన్ బస్సు యాత్ర, బహిరంగ సభలకు శ్రీకారం చుట్టారు. కడప పార్లమెంట్ స్థానం పరిధిలో.. ప్రొద్దుటూరులో వైఎస్సార్‌సీపీ తొలి 'మేమంతా సిద్ధం' సభ నిర్వహించారు. సొంత జిల్లాలో సీఎం జగన్‌కు పార్టీ శ్రేణులు, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. తొలిరోజు బస్సు యాత్ర ముగించుకుని సభలో పాల్గొన్న సీఎం జగన్. ఈ క్రమంలో సముద్రంలా తరలివచ్చిన జనంతో ప్రొద్దుటూరు సభా ప్రాంగణం జనసంద్రమైంది. జయహో జగన్ నినాదాలతో ప్రొద్దుటూరు సభా ప్రాంగణం మార్మోగింది. సుపరిపాలనతో చేసిన మంచిని ప్రజలకు వివరించి.. ప్రత్యర్థుల మోసాలను ఎండగట్టారు. కూటమి వద్దు.. జగనన్న వన్స్‌మోర్ అని కడప వాసులు నినదించారు. జగనన్నను మళ్ల గెలిపించుకునేందుకు కడప జిల్లాలోని నియోజకవర్గాలన్నీ సిద్ధమంటూ గళం వినిపించారు.

# హైదరాబాద్‌లో ఎపి ఆఫీసలుకు ముగిసిన గడువు

**-పదేళ్లు పూర్తవుతున్నందున కొనసాగింపు కదురకపోవచ్చు**
**-కొనసాగుతున్న ఏపీ ఆఫీసులు ఖాళీ చేయాల్సిందే**

తరంగాలు -హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై జూన్ 2వ తేదీతో పదేళ్లు పూర్తవుతుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే పరిమితమవుతుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ఇక్కడ కొనసాగుతున్న ఆఫీసులు, గెస్ట్ హౌస్ లు ఖాళీ చేయాల్సి ఉంటుంది. లేదంటే కిరాయిలు కట్టాల్సిందే. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం, సమైక్య ఏపీ విభజన జరిగిన 10 ఏళ్ల తర్వాత, అవశేష రాష్ట్రం ఏపీ తన ఆధీనంలో ఉన్న భవనాలను, హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌ను కూడా ఖాళీ చేసి తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలి. అంటే జూన్ 2 లోపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. అయితే ఖాళీ చేయడమా..? లేకుండా కిరాయిలు కట్టడమా అనే నిర్ణయాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. గడువు ముగిసే నాటికి ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరదు. జూన్ 4వ తేదీన అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. దీంతో ఏం జరుగబోతోందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం లేక్ వ్యూ అతిథి గృహం, లక్డీకాపూల్ లోని సీఐడీ ఆఫీసు, ఆదర్శ్ నగర్ లోని హెర్మిటేజ్ భవనం ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ఖాళీ చేయడానికి మరో ఏడాది పాటు గడువు ఇవ్వాలని ఆంధప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ సర్కారును అభ్యర్థించింది. దీనిని తెలంగాణ సర్కారు తిరస్కరించినట్టు సమాచారం. అయితే అ÷-దదె ప్రాతిపదికన ఏడాది పాటు వినియోగించుకునేందుకు అవకాశం ఇస్తుందని తెలుస్తోంది. 2016లో అప్పగి ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిని రాజధానిగా ప్రకటించారు. పలు విభాగాలను, శాఖల కార్యాలయాలను అక్కడికి మార్చారు. ఏడాది పాటు ఈ తరలింపు పక్రియ కొనసాగింది. 2019లో ఏపీ ప్రభుత్వం కొన్ని భవనాలను తెలంగాణ సర్కారుకు అప్పగించింది. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ గా ఉన్న నరసింహన్ ఈ భవనాలను ఆస్తిపన్ను నుంచి మినహాయిం చాలని తెలంగాణ సర్కారుకు సూచించారు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్, సీఐడీ ఆఫీసు, హెర్మిటేజ్ భవనాలను అవసరాల కోసం ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంటుందని చెప్పారు. అప్పటి ప్రభుత్వం అంగీకరిచింది. ప్రస్తుతం గడువు ముగిసినందున ఈ మూడు భవనాలను ఏపీ ప్రభుత్వం ఖాళీ చేస్తుందా.. లేక అద్దె చెల్లిస్తుందా..? అనేది ఆసక్తికరంగా మారింది.

# రేపు పార్టీ మారడని చెప్పగలమా?

**-దానం నాగేందర్‌ది పార్టీలు మారే చరిత్ర**

తరంగాలు -హైదరాబాద్,



దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ కేటాయించడంపై ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాజాగా ఆ పార్టీకి చెందిన మరోనేత దానంకు వ్యతిరేకంగా కోర్టులో కేసు వేయడం దుమారం రేపుతున్నది. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ టికెట్ దానం నాగేందర్‌కు ఇవ్వడంపై కాంగ్రెస్ నేత రాజు యాదవ్ దానంపై విమర్శలు గుప్పించారు. బలమైన నేత అనుకుని టికెట్ ఇచ్చారు. నా దృష్టిలో ఆయన బలమైన నేత కాదని ఆరోపించారు. పార్టీలు మారి వచ్చిన నేత రేపు గెలిస్తే పార్టీ మారడని గ్యారంటీ లేదన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీ టికెట్ ఎలా తీసు కుంటాడు? కాంగ్రెస్ హై కమాండ్ టికెట్ ఇచ్చింది కాబట్టి మేము వ్యతిరేకించడం లేదన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయాలని డిమాండ్ చేశారు. దానంపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తూ ముందు స్పీకర్ కి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన చర్య తీసుకోలేదు కాబట్టి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశానని రాజు యాదవ్ తెలిపారు. దానం నాగేందర్ ఇలా పోటీ చేస్తే గెలవడు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తే గెలుస్తాడని చెప్పారు. దానం కోవర్ట్ కాదు అనిపించుకోవాలి అంటే ఆయన రాజీనామా చేసి పోటీ చేయాలి. లేందంటే దానం నాగేందర్‌ను మేము కోవర్టుగా భావిస్తామన్నారు.

# నిజాలు వెల్లడిస్తారు

(మొదటి తరువాయి)

కాని, వారికి ఏం కనిపెట్టలేకపోయారని చెప్పారు.మార్చి 28, గురువారం కోర్టులో కేజీవ్రాల్ అన్ని విషయాలను వెల్లడిస్తారని అన్నారు. లిక్కర్ కేసులో దేశ ప్రజలకు కేజీవ్రాల్ నిజాలను చెబుతారని తెలిపారు. రెండు రోజుల క్రితం కేజీవ్రాల్.. ఢిల్లీలో నీళ్ల సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అతిషికి లేఖ రాశారని.. అందుకు కేజీవ్రాల్ పై కేంద్ర సర్కార్ కేసు నమోదు చేసిందన్నారు. ఢిల్లీని నాశనం చేయాలనుకుంటున్నారా?.. ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకుంటున్నారా? అంటూ కేంద్రాన్ని నిలదీశారు. కేజీవ్రాల్ జైలులో ఉన్నా.. ఆయన ఆత్మ ప్రజల్లో ఉందని సునీతా కేజీవ్రాల్ చెప్పారు. కాగా, ఈనెల 21 ఈడీ అధికారులు కేజీవ్రాల్ ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏడు రోజుల ఈడీ కస్టడీలో ఉన్నారు కేజీవ్రాల్. ఈరోజుతో కస్టడీ ముగియడంతో గురువారం ఆయనను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చనున్నారు ఈడీ అధికారులు.

## లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

**-మధ్యంతర బెయిల్ నిరాకరించిన హైకోర్టు**



లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు. తన అరెస్ట్‌ను, ఈడీ కస్టడీకి పంపుతూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. ఢిల్లీ హైకోర్టులో కేజీవ్రాల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తనను అక్రమంగా ఈడీ అరెస్ట్ చేసిందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. బుధవారం ఈ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించింది. అయితే.. తనకు ఉపశమనం లభించవచ్చని ఆశించిన కేజీవ్రాల్‌కు నిరాశే ఎదురైంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అందుకు బదులుగా.. ఈడీకి న్యాయస్థానం ఒక నోటీసు జారీ చేసింది. కేజీవ్రాల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు గాను ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈడీకి కోర్టు సమయం ఇచ్చింది. దీంతో.. కేజీవ్రాల్ ప్రస్తుతానికి జైలులోనే ఉండాల్సి ఉంటుంది. కాగా.. విచారణ సమయంలో ఇరువర్గాలకు చెందిన న్యాయవాదుల మధ్య వాడీవేడీగా వాదనలు కొనసాగాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత సిట్టింగ్ సీఎంను అరెస్ట్ చేయడం సరికాదని కేజీవ్రాల్ తరపున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. కేజీవ్రాల్‌ను వెంటనే ఈడీ కస్టడీ నుంచి రిలీజ్ చేయాలని కోరారు. కేజీవ్రాల్, ఆమ్ ఆద్మీ పార్టీని నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే ఈడీ అరెస్ట్ జరిగినట్లు ఆయన కోర్టు ముందు ప్రస్తావించారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50 ప్రకారం కేజీవ్రాల్ స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదని అన్నారు. కేజీవ్రాల్ ప్రాథమిక మానవ హక్కులను ఈడీ ఉల్లంఘించిందని, నేరాన్ని నిర్ధారించడంలో ఈడీ విఫలమైందని పేర్కొన్నారు. కేజీవ్రాల్ ఈడీ అరెస్ట్ రాజకీయ పరమైందని ఆరోపించారు. అటు.. ఈడీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తమ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్నాక.. ఢిల్లీ హైకోర్టు పైవిధంగా స్పందించింది.

## ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి

-కాంగ్రెస్ కమిటీలో ఎంపి స్థానాలపై తుది నిర్ణయం
- 8స్థానాలపై చర్చించనున్న నేతలు




తరంగాలు-న్యూఢిల్లీ,
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలో సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న లోక్‌సభ స్థానాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. ఇప్పటికే 2 దఫాల్లో 9 మందిని ఏఐసీసీ ప్రకటించింది. 8 స్థానాలు ఖమ్మం, భువనగిరి, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్‌పై సమావేశంలో చర్చించి సీఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది. 8 స్థానాల్లో 6 స్థానాలపై ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. మూడు స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం , భువనగిరి, నిజామాబాద్ స్థానాలపై కాంగ్రెస్ నేతలు కుస్తీ పడుతున్నారు. ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మల్లు నందిని, తుమ్మల యుగంధర్, రాజేంద్ర ప్రసాద్‌లు టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరి నుంచి టికెట్ కోసం చామల కిరణ్, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, గుత్తా అమిత్, కోమటి రెడ్డి ఫ్యామిలీ ప్రయత్నాలు చేస్తోంది. నిజామబాద్ టికెట్ బరిలో జీవన్ రెడ్డి, సునీల్ రెడ్డి, అనిత రెడ్డి ఉన్నారు. రాత్రికి అన్ని స్థానాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే హస్తం శ్రేణులు ఉండనున్నాయి. పార్లమెంట్ స్థానాల వారీగా సమీక్షలు చేస్తూ రేవంత్ దిశానిర్దేశం చేస్తున్నారు.

## తెలంగాణలో మండుటెండలు

-భగభగమంటున్న సూరీడు
-అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

తరంగాలు-హైదరాబాద్,



తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుతన్నాడు. మంగళవారంఆదిలాబాద్ జిల్లాలో ఏ ఏడాదిలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో రానున్న 3 రోజులు ఉష్ణోగ్రతలు పెరుగనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణం ఉష్ణోగ్రతలు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని తెలియజేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ క్రమంలో ఆరుబయట పనిచేసేవారితో పాటు పగటి పూట ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో గత కొద్ది రోజులుగా పొడి వాతావరణం ఉండగా.. ప్రస్తుతం ఎండల తీవ్రత మరింత పెరిగింది. భానుడి భగభగలు ప్రారంభమయ్యాయి. మార్చి 26 నుంచి ఉష్ణోగ్రతలు మరింత అధికమయ్యాయి. ఈ ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. మార్చి 26న తలమడుగు, జైనథ్ మండలాల్లో గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదనైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీలు నమోదయింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంస్థ ఎండల పెరుగుదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఆరుబయట పనిచేసే వారు, మధ్యాహ్నం పూట ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లకపోవటమే ఉత్తమని చెబుతున్నారు. కాటన్ దుస్తులు ధరించాలని.. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, తలపై టోపీ వంటి ధరించాలని చెబుతున్నారు. వడదెబ్బకు గురి కాకుండా నీళ్లు ఎక్కువగా తాగాలని.. పండ్ల రసాలతో పాటు కొబ్బరినీళ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. మసాలా ఫుడ్స్‌కు దూరంగా ఉండి తేలికైన ఆహారం తీసుకోవాలని అంటున్నారు.

## పెరుగుతున్న ఎన్ఆర్ఐ అభ్యర్థులు

తరంగాలు ప్రతినిధి:



రాష్ట్రంలో ఎన్నికల బరిలో దిగుతున్న ఎన్ఆర్ఐ సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2019 ఎన్నికల్లో ముగ్గురు పోటీచేస్తే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఆరుగురు పోటీలో ఉన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల్లో ఒకరు పోటీ చేస్తున్నారు. డబ్బు ఖర్చు పెట్టుకోవడమే వారి ప్రధాన అర్హతగా రాజకీయ పార్టీలు సీట్లు ఇస్తున్నాయి. ప్రస్తుత ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్వతీపురం నుండి టిడిపి తరుపున పోటీచేస్తున్న గోనెల విజయరావు విదేశాల్లో స్థిరపడ్డారు. కోనసీమ జిల్లా రాజోలు నుండి జనసేన తరుపున పోటీచేస్తున్న దేవవరప్రసాదరావు కూడా విదేశాల్లో స్థిరపడిన వక్తే, ఇక చింతలపూడి నుండి పోటీలో ఉన్న సొంగా రోషన్ విదేశాల్లో ఉంటూ వ్యాపారాల్లో స్థిరపడ్డారు. కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గం నుండి పోటీలో ఉన్న వెనిగళ్ల రాము ఎన్ఆర్ఐ. గుడివాడకు వచ్చి పెద్దఎత్తున డబ్బు ఖర్చు పెట్టుకుని సేవా కార్యక్రమాల పేరుతో ప్రజల్లోకి వెళ్లారు. ప్రస్తుతం టిడిపి అతనికి సీటు కేటాయించింది. అలాగే గుంటూరు పార్లమెంటు నుండి పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ కూడా ఎన్ఆర్ఐ అక్కడ వైద్య రంగానికి చెందిన పుస్తకాలు రాస్తూ, వైద్య విద్యార్థుల అడ్మిషన్లకు సంబంధించిన కన్సల్టెన్సీని నడుపుతూ కోట్లు సంపాదించారు. అదే అర్హతగా ప్రస్తుతం గుంటూరు పార్లమెంటు బరిలో ఉన్నారు. గతంలోనూ ఎన్నికల సమయంలోసీటు కోసం ప్రయత్నించారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నుండి పోటీలో ఉన్న కాకర్ల సురేష్ కూడా ఎన్ఆర్ఐనే. . వీరు కాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయడం కోసం రాష్ట్రానికి వచ్చి డబ్బు ఖర్చుపెట్టుకుని ప్రచారాలు చేసిన వారు 23 మంది వరకూ ఉన్నారు.

# అధికారం, ఆస్తుల కోసమే కాంగ్రెస్‌లోకి రంజిత్ రెడ్డి

-రంజిత్‌రెడ్డి అంటే జనానికి ఏం తెలుసు
-ఆయనను ఎంపిగా గెలిపించాకనే ప్రజలకు పరిచయం
-చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి తీరుపై కెటిఆర్ విమర్శలు



తరంగాలు -హైదరాబాద్,
: ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి.. కేవలం అధికారం, ఆస్తుల కోసమే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రంజిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించుకున్న తర్వాతనే, ఆయన ఎవరో ప్రపంచానికి తెలిసిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలతో కేటీఆర్ సమావేశమై, లోక్‌సభ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2019లోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి గెలిపించారని గుర్తు చేశారు. రంజిత్ రెడ్డికి రాజకీయంగా పార్టీలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో కూడా ఆయనకు స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు కవిత తన సోదరి అని చెప్పుకునే రంజిత్ రెడ్డి.. ఆమెను అరెస్టు చేసిన రోజే నవ్వుకుంటూ కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వార్థపరుడు అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళాడు అని చర్చించుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. గతంలో ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కూడా పార్టీ కన్నా తానే ఎక్కువ అనుకొని ఇతర పార్టీలోకి వెలితే ఫలితం ఏమైందో అందరికీ తెలుసు. ఒక పార్టీ కన్నా తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో గెలవరు. అదే నిజమైతే దేశంలో పార్టీలు ఉండవు. స్వతంత్ర అభ్యర్థులే గెలుస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనసులు కలిసినంత మాత్రాన? మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం అని కేటీఆర్ పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
కీలక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారంలో ప్రస్తావించాల్సిన అంశాలపై రోజుకో నియోజకవర్గం నేతలతో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమావేశమయ్యారు. గత ఎన్నికల్లో చేవెళ్ల నుంచి విజయం సాధించిన రంజిత్ రెడ్డి ఈ మధ్య కాలంలోనే కాంగ్రెస్‌లో చేరారు. దీనిపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
పార్టీ వీడిపోతున్న వారిని, ముఖ్యంగా ఎంపీ రంజిత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రవ విమర్శలు చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు తన సోదరి అని చెప్పుకుని కవితపైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు సోదాల పేరుతో దాడి చేసి అరెస్టు చేసిన రోజే.. రంజిత్ రెడ్డి నవ్వుకుంటు పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళారని చర్చించుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనుసులు కలిసినంత మాత్రాన మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్‌లపై కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం. చేవెళ్ల నియోజకవర్గంలో 13న కెసిఆర్ బహిరంగ సభ ఉంటుంది. సామాజిక సమీకరణాల రీత్యా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు సులభం అవుతుంది. అని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజులతోపాటు బీసీల కోసం కొన్ని దశాబ్దాలుగా అండగా నిలబడిన వ్యక్తి అని అన్నారు. ఒకవైపు బీసీల కోసం పాటుపడుతూనే, మరోవైపు అన్ని సామాజిక వర్గాలను, మైనార్టీలను కలుపుకుపోయిన మంచి మనిషి, నాయకుడు కాసాని అంటు కితాబు ఇచ్చారు.

# ఎస్సి వర్గీకరణ మోడీ తోనే సాధ్యం

-బీజేపీ అభివృద్ధిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి...
-బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్...
-ఫోన్ ట్యాపింగ్ పేరుతో బిఆరెస్ అధికార దుర్వినియోగం ...
-గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి...






తరంగాలు ప్రతినిధి:
హన్మకొండ:కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు.హనుమకొండ హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో బిజెపి వరంగల్ పార్లమెంట్ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది .అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో బిఆరెస్ అధికార దుర్వినియోగం చేసిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశం కేంద్రం పరిధిలోకి వస్తుందనీ,కేటీఆర్ మాటలు తగ్గించుకుంటే మంచిదన్నారు.బీజేపీ, బిఆరెస్, ఎం ఐ ఎం ఒక్కటి అని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందింది.ఇప్పుడు అదే ఎం.ఐ.ఎం తో కాంగ్రెస్ వంత పడుతుందన్నారు.వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ మోడీ నేత్రత్వంలో జరిగిన అభివృద్ధి ప్రపంచం చూస్తుంది అని అన్నారు.మోడీ నాయకత్వంలో ఈసారి 400 సీట్లు దాట్టడం ఖాయం అని అన్నారు. వరంగల్ లోను బీజేపీ ఎంపీగా కచ్చితంగా గెలుస్తాం అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కాజిపేట వ్యాగన్ పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ వచ్చింది. ఇంకా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, మామునుర్ ఎయిర్ పోర్టు,



ఎడ్యుకేషన్ హబ్ గా వరంగల్ ను తీర్చి దిద్దుతాం అన్నారు.ఎస్సి వర్గీకరణ మోడీ తోనే సాధ్యం అవుతుంది అన్నారు. దేశంలోని అన్ని వర్గాలు మోడీ నాయకత్వంలో అభివృద్ధి సాధిస్తుంది.1984 లో బీజేపీ 2 సీట్లు గెలిచినప్పుడు, వరంగల్ ఒకటి మళ్ళీ ఇప్పుడు 2024 లో 400 సీట్లలో ఒకటిగా ఉంటుందన్నారు.

### మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు

కాంగ్రెస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటున గెలిచింది అన్నారు. బిఆరెస్ మీద కోపంతో కాంగ్రెస్ కు వేసారు. కానీ కాంగ్రెస్ మీద ప్రేమతో కాదు అన్నారు.కానీ కాంగ్రెస్ పాలన కుడా బిఆరెస్ లాగే ఉందని అన్నారు.అందుకే ఈసారి మోడీ పాలనకు ఓటు వేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు.దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న మోడీకి ప్రజలు ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, పార్లమెంట్ క్లస్టర్ ఇంఛార్జి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ ఎమ్మెల్యే శ్రీ మర్థినేనీ ధర్మారావు, మాజీ మేయర్ డా.టి.రాజేశ్వర్ రావు, వరంగల్ పార్లమెంట్ ప్రభారి డా.వి.మురళీధర్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, గురుమూర్తి శివకుమార్, రావుల కిషన్, రత్నం సతీష్ షా, మురళీధర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వినర్ తాల్లపల్లి కుమారస్వామి, కొలను సంతోష్ రెడ్డి, అర్.పి.జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి, దేషిని సదానందం గౌడ్, బాకం హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీనువైట్ల, గోపీచంద్ సినిమాకు నిర్మాతల కష్టాలు

చాలా కాలం తరువాత దర్శకుడు శ్రీను వైట్ల మళ్ళీ ఒక సినిమా మొదలెట్టారు. ఈసారి గోపీచంద్ తో ప్లాన్ చేశారు, వేణు దోనేపూడి అనే నిర్మాత చిత్రాలయం బ్యానర్ మీద ఈ సినిమాని గత సంవత్సరం సెప్టెంబర్ లో మొదలెట్టారు. షూటింగ్ కూడా కొంత అయింది. అయితే ఈ సినిమా షూటింగ్ మొదలెట్టిన కొన్ని రోజులకే నిర్మాత వేణు దోనేపూడి చేతులెత్తేసినట్టు పరిశ్రమలో ఒక టాక్ నడిచింది. అతనికి తెలిసిన ఇంకో నిర్మాత దగ్గర కొంత డబ్బులు తీసుకొని మరికొన్ని రోజులు షూటింగ్ చేసినట్టుగా సమాచారం. అయితే ఆమధ్య 'భీమా' ప్రచారాలకు వచ్చిన గోపీచంద్ ని తను చేస్తున్న శ్రీను వైట్ల సినిమా గురించి, ఆ సినిమా నిర్మాతలు మారుతున్నారా అన్న ప్రశ్న అడిగితే తనకు తెలియదని దాటవేసారు. 'నేను శ్రీను వైట్లతో మాట్లాడి చాలా రోజులు అయింది, ఈ 'భీమా' సినిమా ప్రచారాల్లో వున్నాను' అని తప్పుకున్నారు గోపీచంద్. అయితే అప్పటికే ఆ సినిమా నిర్మాత వేణు దోనేపూడి తన దగ్గర డబ్బులు లేవని, ఈ ప్రాజెక్ట్ కి ఇంక తాను పెట్టలేను అని చెప్పేసారు అని పరిశ్రమలో టాక్ నడిచింది. అయితే ఈ ప్రాజెక్ట్ ని 'మజిలీ' సినిమా నిర్మాతలు సాహు, హరీష్ పెద్ది తీసుకుంటారని ఆమధ్య ఒక ప్రచారం కూడా పరిశ్రమలో నడిచింది. ఎందుకంటే ఆ నిర్మాతలు వేణు కి బాగా తెలిసినవారు అని, వాళ్ళ దగ్గర కూడా కొంత డబ్బు తీసుకున్నారు అని ఒక టాక్ నడిచింది. కానీ ఇప్పుడు అనూహ్యంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ పేరు వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిపి వేణు దోనేపూడి ఈ సినిమాని నిర్మించనున్నారని ఒక అధికార ప్రకటన వచ్చింది. అంటే ఈ సినిమా తిరిగి తిరిగి మళ్ళీ పీపుల్ మీడియా వాళ్ళ దగ్గరకి వచ్చిందని అనుకుంటున్నారు. అయితే మరి 'మజిలీ' నిర్మాతలు ఎందుకు తప్పుకున్నారో తెలియదు కానీ, ఈ ఆగిపోయిన సినిమాకి నిర్మాత టిజి విశ్వప్రసాద్ తీసుకోవటం ఆసక్తికరం.

చాలా కాలం తరువాత మళ్ళీ మంచి విజయంతో రావాలన్న దర్శకుడు శ్రీను వైట్ల సినిమాకి ఇలా కష్టాలు మొదట్లోనే ఆరంభం అయ్యాయి. అయితే ఇప్పుడు పెద్ద సంస్థ అయిన టిజి విశ్వప్రసాద్ తీసుకున్నారు కాబట్టి ఈ సినిమా విజయవంతంగా షూటింగ్ పూర్తి చేసుకొని విడుదల అవుతుంది అనే నమ్మకం దర్శకుడికి, నటుడు గోపీచంద్ కి ఇప్పుడు వచ్చి ఉంటుంది అని అంటున్నారు.

## లండన్‌లో ఇల్లు కొనేసిన ప్రభాస్



ప్రభాస్ లండన్లో ఇల్లు కొన్నాడన్న వార్త ఇప్పుడు అక్కడా ఇక్కడా ప్రచారంగా మారింది. 'కల్కి 2898 ఏడీ' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు ప్రభాస్ తాజాగా ఆయనకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. లండన్‌లో విలాసవంతమైన ఇంటిని ఆయన కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. సినిమా షూట్స్, వెకేషన్స్ కోసం అక్కడికి వెళ్లినప్పుడల్లా అదే ఇంట్లో ఉండేవారని.. రూ.కోటి వరకు అద్దె చెల్లించేవారని సమాచారం. ఆ ఇల్లు బాగా నచ్చడంతో భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'సలార్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రభాస్. ఎపిక్ యాక్షన్ ఫిల్మ్‌గా ఇది రూపుదిద్దుకుంది. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' కోసం వర్క్ చేస్తున్నారు. భారీ బ్జడెట్‌తో సైన్స్ ఫిక్షన్ మూవీగా ఇది తెరకెక్కుతోంది. దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రభాస్ పోషిస్తోన్న భైరవ పాత్రను ఉద్దేశించి ఇటీవల నిర్మాత స్వప్నదత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భైరవ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ నిలుస్తుందన్నారు. మరోవైపు, మారుతితో 'రాజాసాబ్', ప్రశాంత్ నీల్‌తో 'సలార్ 2' చేస్తున్నారు ప్రభాస్.

## ఫ్యామిలీస్టార్ ప్రచార ప్రమోషన్లు షురూ

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. 'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్ కూడా మార్చి 28న విడుదల చేయనున్నట్లు తెలిపింది. అయితే ఈ మూవీ విడుదలకు ఇంకా 8 రోజులే ఉండటంతో సినిమా విజయం సాధించాలని హోమం నిర్వహించింది శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్. ఎస్‌వీసీ బ్యానర్ అధినేత దిల్‌రాజ్‌తో పాటు శిరీష్ ఈ హోమం నిర్వహించగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హీరో విజయ్ దేవరకొండ వచ్చాడు. ఇక హోమంలో పాల్గోన్న విజయ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.






## అదితితో సిద్ధార్థ్ రహస్య వివాహం

కోలీవుడ్ హీరో సిద్దార్థ్ మళ్లీ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తుంది. తెలుగు నటి అదితి రావు హైదరీని సిద్దార్థ్ వివాహం చేసుకున్నట్లు సమాచారం. వనపర్తి జిల్లాలోని శ్రీరంగపురం ఆలయంలో ఈ పెళ్లి జరుగగా.. ఇరు కుటుంబాలు సహా అత్యంత సన్నిహితులు ఈ వివాహంకు హాజరయినట్లు తెలుస్తుంది. అయితే వనపర్తి సంస్థానాధీశుల వారసుల్లో నటి అదితి రావు హైదరి కూడా ఒకరు అన్న విషయం తెలిసిందే. దీంతో పురోహితులు దగ్గరుండి ఈ పెళ్లి జరిపించినట్లు సమాచారం. అయితే ఈ పెళ్లిపై అటు సిద్దార్థ్ కానీ.. ఇటు అదితి రావు హైదరీ కానీ ఎటువంటి ప్రకటన చేయలేదు

## రామ్‌చరణ్ పుట్టిన రోజు అన్నదానం చేసిన తల్లి సురేఖ



తన తనయుడు రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా సురేఖ భక్తులకు అన్నదానం చేశారు. "అత్తమ్మ కిచెన్' సారథ్యంలో 500 మందికి సురేఖ అన్నదానం చేశారు. చినజీయర్ స్వామి ఆశీస్సులతో అపోలో ఆస్పత్రిలోని దేవాలయంలో నిర్వహించిన పుష్కరోత్సవంలో పాల్గొన్న భక్తుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం' అని ఇన్‌స్టాలో వీడియో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పనులను ఆమె దగ్గరుండి చూసుకున్నారు. ఉపాసన, కుటుంబసభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపు, రామ్‌చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని పలువురు విషెస్ చెప్పారు. 'ఆస్కార్ పురస్కారం పొందిన చిత్రంలో నటించి, గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకున్న రామ్‌చరణ్‌కు నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సంపూర్ణ ఆనందం, సుఖ సంతోషాలు అందించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. దైవ భక్తి మెండుగా ఉన్న చరణ్ సానుకూల దృక్పథంతో ఆలోచిస్తాడు. పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో ఉంటాడు. కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఒక విద్యార్థిలా నడుచుకుంటాడు. తండ్రికి తగ్గ తనయుడిగా ముందుకు వెళ్తున్న చరణ్ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా' పవన్ కల్యాణ్ 'మా గేమ్ ఛేంజర్ రామ్‌చరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. తుపాను మాదిరిగా యాక్షన్‌కు ముందు నువ్వు నిశ్శబ్దం, నిదానంగా ఉంటావు. ఆ తర్వాత మెరుపులు మెరిపిస్తావు. అభిమానుల పట్ల నువ్వు చూపించే ప్రేమ, వినయం ఎప్పటికీ మారదు. (జరగండి పాటను ఉద్దేశించి) నీకు నీ అభిమానులకు నేను ఇచ్చే పుట్టినరోజు కానుక ఇదే' శంకర్ 'హ్యాపీ బర్త్‌డే చరణ్. ప్రేమ, వ్యక్తిత్వాన్ని మీరు మరింత వ్యాప్తి చేయాలని.. మరెంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నా. మరో అద్భుతమైన సంవత్సరాన్ని మాకు అందించాలని ఆశీస్తున్నా. లవ్ యూ చరణ్' సాయి ధరమ్ తేజ్ ..ఇలా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**